నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 19 మార్చి 2024 | www.navatelangana.com

బెల్ట్ షాపులు బంద్ చేయాలి



నవతెలంగాణ-హత్నూర

బెల్ట్ షాపులను బంద్ చేయాలని కోరుతూ హత్నూర మండలంలోని పన్యాల, బడంపేట గ్రామస్తులు, సత్యశోధన యూత్ సభ్యులు సోమవారం హత్నూర ఎస్సై సుభాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిరాణం షాపుల్లో అమ్మే మద్యం అమ్మకాలను బంద్ చేయాలని గ్రామసభలో తీర్మానం చేశామన్నారు. అయినా మద్యం విక్రయిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలన్నా రు. బెల్ట్ షాపుల వల్ల తాగుడుకు బానిసై మహిళలను ఇబ్బ ందులకు గురి చేయడంతో పాటు ఇంట్లో ఉన్న రేషన్ బియ్యాన్ని అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలో తీర్మానించిన విధంగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు కావడానికి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు, మహిళలు, సత్యశోధక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ సోమవారం జిల్లాలోని ములుగు, నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను, పరిశీలించి, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బం దికి సూచించారు. సమయపాలన పాటించా లని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో 100% పూర్త య్యేటట్లు ప్రణాళికలు రూపొందించుకొని నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కార్య కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో , ఆరోగ్య కార్యక్రమాల పైన ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు,టాబ్లెట్ల వినియోగం, బాలింతల గృహ సందర్శన, పోషకాహారం, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. డీఎంహెచ్ఓ తో పాటు డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ శ్రీనివాస్‌లు ఉన్నారు.

22 నుంచి జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

నవతెలంగాణ-మెదక్

జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల 22 నుంచి జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేకర్ గౌడ్ అధ్యక్షతన జరగనున్నట్లు జెడ్పీ సీఈఓ ఎల్లయ్య సోమవారం తెలిపారు. ఈ నెల 22న ఉదయం 11 గంటలకు స్థాయి సంఘం 3 వ్యవసాయం, స్థాయి సంఘం 5 స్త్రీ, శిశు సంక్షేమం, మధ్యాహ్నం 2 గంటలకు స్థాయి సంఘం 6 సాంఘిక సంక్షేమం, ఈ నెల 23వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్థాయి సంఘం 2 గ్రామీణాభివృద్ధి, స్థాయి సంఘం 4 విద్య, ఆరోగ్యం, స్థాయి సంఘం 1 ఆర్థిక ప్రణాళిక, స్థాయి సంఘం 7 పనులపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు. సంబంధిత ప్రజా ప్రతినిదులు, అధికారులు సకాలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

నిర్మల జగ్గారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



నవతెలంగాణ-కొండాపూర్

టీఎస్ఐఐసి కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా నిర్మల జగ్గారెడ్డి నియామకం అయిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆమెను మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ.. సోమవారంశాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-వట్‌పల్లి

పక్కింటి వారితో గొడవపడగా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో.. మనస్తాపానికి గురై ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతుల బొగుడలో ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొండి కిష్టమ్మ(52)కు ఈనెల 15న తన ఇంటి పక్క వారితో గొడవ జరిగింది. దాంతో వారు కిష్టమ్మపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదైంది. ఈ విషయం తెలిసి తీవ్ర మనస్తాపానికి గురైన కిష్టమ్మ..బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెల్సుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బావిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీసి.. జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలి భర్త బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కోటేశ్వరావు తెలిపారు.

రామచందర్‌ను కలిసిన కొండాపురం జగన్



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా నూతనంగా నియమితులైన వడ్డేపల్లి రామచందర్‌ను సోమవారం జాతీయ ఎస్సీ కమిషన్ ఆఫీస్ హైదరా బాద్‌లో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి.. శాలు వాతో సన్మా నించారు. ఆయనతో పాటు అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్, తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మూరహరి జిల్లా కార్యదర్శిలు సురేష్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అంగన్వాడీ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకో వాలని సీడీపీఓ రమాదేవి అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ సెక్టార్ పరిధి లోని వెంకటాపూర్ గ్రామంలో పోష ణ పక్వాడ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గర్భవతులకు సీమంతాలు చేశారు. అలాగే ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన మరియు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఒ ఛాయాదేవి, సెక్టార్ సూపర్వైజర్ వసంత , గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ , పోషణ అభియాన్ అధికారి శ్రీనివాస్ , అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

వార్డులకు నిధుల కేటాయింపు విషయంలో వివక్ష



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీకి వచ్చిన టీయుఎఫ్ఐడిసి నిధుల విష యంలో వివక్ష చూపుతున్నారని బీజ ేపీ కౌన్సిలర్లు కమిషనర్‌కు ఫిర్యా దు చేశారు. నర్సాపూర్ పట్టణ ంలోని మున్సిపల్ కార్యాలయంలో బీజేపీకి చెందిన కౌన్సిలర్‌లు బుచ్చేష్ యా దవ్, లతా రమేష్ యాదవ్, ఎరుకల యాదగిరి, సంఘసాని సురేష్‌లు సోమ వార ం కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సి పా లిటీకి మంజూరైన టీయుఎఫ్ఐడిసి నిధులను వార్డులకు కేటాయించే విషయ ం లో వివక్షత చూపుతున్నారన్నారు మున్సిపాలిటీ పరిధిలోని 2, 4 ,5 ,10, 11, 13 వార్డులకు అత్యవసర పనులకు నిధులు అవసరం ఉన్నా కేటాయించకుండా కొన్ని వార్డులకు అవసరం లేకపోయినా నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఈ విష యమై విచారణ జరిపి అవసరమున్న వార్డులకు నిధులు కేటాయించాలన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న వర్ధంతిని సోమవారం ఆయన అభిమానులు, పలు రాజకీయ పార్టీల నాయకులు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొమ్మ వెంకన్న ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే హుస్నాబాద్ లో గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశారని కేడం లింగమూర్తి తెలిపారు. హుస్నాబాద్‌కు బస్సు డిపో, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. హుస్నాబాద్ లో పేరొందిన నాయకులలో సగం కంటే ఎక్కువ మంది బొమ్మ వెంకన్న వద్ద శిష్యరికం చేసిన నాయకులే ఉంటారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా అన్ని పార్టీల నాయకులతో బొమ్మ వెంకన్న స్నేహపూర్వకంగా ఉండే వారన్నారు.

పిడుగుపాటుతో ఎద్దు మృత్యువాత



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఈదురు గాలులతో, ఉరుములు మెరుపులతో వర్షం పడింది. అయితే గ్రామానికి చెందిన చెట్లకింద రమేష్ యొక్క ఎద్దు మేతమేస్తుండగా.. పిడుగు పడడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. కాగా ఆ ఎద్దు విలువ రూ.50 వేల వరకు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

గీతమ్‌లో కృత్రిమ మేధపై సెమినార్



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ రెండ్రోజుల జాతీయ కార్యశాలను ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ మోతహర్ రెజా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధ, నేచురల్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎమ్ఎల్పీ), లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లో కీలకమైన భావనలు, వాటిని స్వయంగా వినియోగించే విధానంపై ఇందులో పాల్గొనే వారికి సమగ్ర అవగాహన కల్పించడం ఈ వర్క్‌షాప్ లక్ష్యంగా పేర్కొన్నారు. కృత్రిము మేధ, ప్రాథమిక సూత్రాలు, సాంకేతికతలు, ఆధునిక సమాజంలో దాని ప్రాముఖ్యత, వివిధ రంగాల్లో వాస్తవ-ప్రపంచ అనువర్తనా లపై లోతైన అవగాహన పొందుతారన్నారు. అంతివంగా, కృత్రిమ మేధ, ఎల్ఎల్ఎంలను వారి సంబంధిత రంగాల్లో సమ ర్థంగా ప్రభావితం చేయడానికి, ఆవిష్క రణ, సమస్య-పరిష్కార ప్రయత్నాలకు దోహదప డేందుకు అవసరమైన నైపు ణ్యాలు పొందే వీలుందని తెలిపారు. హైద రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ సిబా: ఉద్దత, ఐఐటీ ఖరగ్పూర్ నుంచి ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ, జియో ప్లాట్ ఫారం ప్రిన్సిపల్ డేటా సైంటిస్ట్ డాక్టర్ ఆకాంక్ష కుమార్, ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫె.సర్ మానేంద్ర శంకర్ దేశార్కర్, ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ రాధిక మామిడి, గీతం నుంచి ప్రొఫెసర్ సయంతన్ నుండల్ ప్రధాన నక్తలుగా పాల్గొంటారని తెలిపారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్ చదివే బీటెక్/ ఎంటెక్/ ఎమ్మెస్సీ విద్యార్థులు, విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థుల కో సం ఈ కార్యశాలను రూపొందించామన్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు ఈనెల 26లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం సమన్వయ ఎకర్తలు డాక్టర్ కె.కృష్ణ 9908085343, డాక్టర్ డి.మల్లికార్జు నరెడ్డి 98493173340 లేదా dkummari(@ gitam.edu, mdoodipa@igitam eduను సంప్రదించాలన్నారు.

గీతమకు డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్ట్..

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కనకదుర్గా భాస్కర్ యనుజాలకు రక్షణ పరిశోధనా, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) నుంచి 42.90 లక్షల పరిశోధనా ప్రాజెక్టు మంజూరు అయింది. 'ఎస్- మిథెల్ ప్లాయ్- 5-వినెల్ టెట్రాజోల్ ఎనర్జిటిక్ బెండర్ కలిగిన ఆక్సిరెట్ యొక్క సింథటిక్ రూట్ అభివృద్ధి' చేయడానికి ఈ గ్రాంటును కేటాయించినట్టు తెలిపారు. డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్టును సాధించిన డాక్టర్ భాస్కర్‌ను గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం అభినందించారు. గడువులోగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.



అకాల వర్షం.. నేలకొరిగిన పంటలు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని వనంపల్లి,భోజ్యానాయక్‌తాండా, పూర్యనాయక్‌తాండా, క్రిష్ణపూర్, సిద్దాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం, శనివారం రాత్రి వరకు భారీ ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షానికి జొన్న, మామిడి పూత, ధాన్యం తదితర పంటలు నేలమట్టం అయి దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంటలు నేలకొరిగి దెబ్బతినడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ, రెవెన్యూ అధికారులచే సర్వే చేయించి తమను ఆదుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన రైతులు వేడుకుంటున్నారు.

సింగూరు కుడి కాలువ ద్వారా సాగునీరు ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు
- ఇరిగేషన్ జిల్లా ఎస్ఈ మురళీధర్‌కి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సింగూరు కుడి కాలువ ద్వారా సాగునీరు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ మురళీధర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం జయరాజ్ మాట్లాడుతూ.. సింగూరు కుడికాలువ ద్వారా సదాశివపేట, కొండాపూర్, మునిపల్లి మండల రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ప్రారంభించి ఏండ్లు గడుస్తున్నా.. నీళ్ల ఇవ్వకుండా అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. సదాశివపేట, మునిపల్లి మండలంలో సాగు నీరు లేక పత్తి పంట వేయడంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు నివారించాలంటే సాగునీరు తప్పకుండా అం దించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 3750 ఎకరా లకు కుడికాలు ద్వారా సాగునీరు అందించాలని.. కానీ ఇప్ప టివరకు ఒక ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదని మండి పడారు. ఇవ్వని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. వానకాలం సీజన్‌కు అయినా సాగునీరు ఇవ్వాలని.. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, నాయకులు మహేష్, రవి పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్‌ను రద్దుచేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధి హామీ పనుల్లో జియో ట్యాగింగ్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి మండల కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలోని కొత్తలాపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధిలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కూలీలు గద్దె దించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని పనుల్లో అనేక మార్పులను చేస్తున్నదన్నారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్ ఐడి దగ్గర ఫోటోలు దింపే సిస్టం వల్ల కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో కూడా నిధుల్ని తగ్గిస్తున్నదని, పెట్టిన బడ్జెట్ కూడా గతేడాది చేసిన పనులకే సరిపోయే విధంగా ఉన్నదన్నారు. రెండు లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయిస్తే తప్పా.. ఉపాధి పనులు దొరికే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పదేండ్ల కాలంలో పనిముట్లు, టెంట్లు, మంచినీరు, మెడికల్ కిట్ల లాంటి సౌకర్యాల్ని కట్ చేసిందన్నారు. పనిచేసిన 15 రోజుల్లో ఉపాధి హామీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతుంటే.. 8 వారాలుగా ఎందుకు డబ్బులు చెల్లిచండం లేదని మండిపడ్డారు. డబ్బుల ఆలస్యంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ఎనిమిది వారాల బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజుకు రూ.800 కూలి ఇస్తే తప్ప పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలు బతికే పరిస్థితి లేదన్నారు. ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి బకాయిలు వెంటనే ఇవ్వకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌస్, గోపాల్, విటల్, మాధవి, నారాయణ, అంజయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదాశివపేటలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో 8 టీములు పాల్గొన్నాయి. విన్నర్‌గా కోమా బాయ్స్ 11టీం, రన్నర్‌గా జై భీమ్ టీం నిలిచాయి. కాగా వారికి మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాణిక్యం, సీఐటీయూ ప్రవీణ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అరిఫ్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ చిన్న, బెస్ట్ బౌలర్‌గా కుమార్‌కు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు మాణిక్యం, ప్రవీణ్ మాట్లాడుతూ.. యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో నడవాలని సూచించారు. గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మెదక్

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని ఎన్పిఆర్డి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌతవమ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వికలాంగులు అనేక సమస్యలతో బాధపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని, అర్హులైన ప్రతి వికలాంగులకు గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వికలాంగులకు రూ. 6000 పెన్షన్ పెంచాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ కేటాయించాలన్నారు. పర్సెంటేజ్ ఉన్న ప్రతి వికలాంగుడికి ఛార్జింగ్ బండ్లు ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామంలో డీఆర్డీఏ ద్వారా వికలాంగులకు ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలన్నారు. మండల, జిల్లా వికలాంగులపై సమైక్య సమావేశాలు జరిపి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ సహాయ పరికరాలను పంపిణీ చేయాలని, మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని, జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులకు వికలాంగ బంధు ప్రకటన ప్రకటించాలని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగుల రిజర్వేషన్ కల్పించి ప్రత్యేక చట్టం చేయాలన్నారు. వికలాంగుల సమస్యల పై ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా నాయకులు దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం..



నవతెలంగాణ-గుమ్మడిదల

ఆసుపత్రికి వెళ్లివస్తానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన గుమ్మడిదల గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల గ్రామానికి చెందిన పూదారి మాధవి(30) శనివారం రోజున సూరారం మల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్లి వస్తానని భర్తతో చెప్పి ఇంటినుంచి వెళ్లింది. సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో.. తెలిసిన వాళ్ల దగ్గర, బంధువుల దగ్గర వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దాంతో ఆమె భర్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా ఆమె ఛామన ఛాయ రంగుతో, ఎత్తు 5.3 ఉంటుందని.. ఇంట్లో నుంచి వెళ్లినప్పుడు పింకు గీతల చీర కట్టుకున్నదని తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

ఎంపీ అభ్యర్థిత్వానికి ఎమ్మెల్సీ మల్లేశం మద్దతు కోరిన బీరయ్య యాదవ్



నవతెలంగాణ-సంగారెడ్డి

కుర్మ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంను తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ కురుమ ఎంపీ అభ్యర్థిత్వం కోసం మద్దతు కోరారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో గొల్ల కురుమల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం డోల్ దెబ్బ బహిరంగ సభలు నిర్వహించి, గొర్రెల పెంపకం దారుల సంఘాలను స్థాపించుటకు తాను ఎనలేని కృషి చేశానన్నారు. మండల్ కమిషన్ బీసీ రిజర్వేషన్‌ల కోసం ఢిల్లీ స్థాయిలో ఉద్యమం చేసినట్టు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అలాగే.. 2001 నుంచి బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేశానన్నారు. కాబట్టి తన ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు తెలపాలని బీరయ్య యాదవ్ కోరారు. అందుకు ఎగ్గే మలేశం సానుకూలంగా స్పందించి..మెదక్ ఎంపీ సీటును బీరయ్య యాదవ్‌కు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, జిల్లా మాజీ మంత్రి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేస్తాన న్నారు. కాగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి మద్దతు ఇచ్చినందుకు బీరయ్య యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు పుప్ప నాగేష్, గంగా నర్సరీ ఐసి మోహన్, జీహెచ్ఎంసి కురుమ సంఘం కార్యదర్శి బండ జుగిందర్, కామారెడ్డి జిల్లా కురు మ సంఘం అధ్యక్షులు భూమన్నప్రకాష్, కిష్టన్న పాల్గొన్నారు.

'సీబీఎల్'లో సీఐటీయూ సిల్వర్ జూబ్లీ వేడుకలు

రక్తదానం చేసిన కార్మికులు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో గల చార్మినార్ బ్రువరిస్ పరిశ్రమ(సీబీఎల్)లో సీఐటీయూ కార్మిక సంఘం ఏకధాటిగా 25సార్లు విజయ కేతనం ఎగురవేయడం పట్ల సోమవారం కార్మికులు సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. అంతేకాకుండా కార్మికులు రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేబర్ ఆఫీసర్ డిప్యూటీ కమిషనర్ శ్రీ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. సిల్వర్ జూబ్లీ సందర్భంగా కార్మికులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్పవిషయమన్నారు. 9 అగ్రిమెంట్లను పూర్తిచేసుకుని ఒకటే యూనియన్ కింద పనిచేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీబీఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో సీబీఎల్ కార్మికులు ఆదర్శంగా నిలవాలన్నారు. సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ.. ఈ పరిశ్రమలో ఎన్నో కార్మిక సంఘాలు పోటీలో దిగినప్పటికీ.. వరుసగా 25సార్లు సీఐటీయూనే విజయం సాధించిందన్నారు. ప్రతిపక్ష సంఘాలపై భారీ మెజార్టీతో సీఐటీయూ కార్మిక సంఘం గెలవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, సీబీఎల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నా రావు, యూనియన్ ఆఫీస్ బేరర్ నాగభూషణం, మల్లారెడ్డి, సత్యంనారాయణ, చంద్రయ్య, దేవరాజ్, కమిటీ సభ్యులు విట్టల్, లక్ష్మారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పది దాటినా తెరవని బడి..

- గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం



నవతెలంగాణ-పట్‌పల్లి

మండల పరిధిలోని గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఉదయం పది గంటలు దాటినా తెరవలేదు. ఒంటిపూట బడులు కావడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు.. బడి తెరవకపోవంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు కొనసాగుతున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోవడంతో ఒక్క ఉపాధ్యాయుడిని నియమించి పాఠశాలను కొనసాగిస్తున్నారు. అయితే ఆయన సమయపాలన పాటించడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత పది ఏండ్లు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని విధులకు ఎగనామం కొట్టాడని విమర్శిస్తున్నారు. ఆ ఉపాధ్యాయుడి తీరు పట్ల పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సోమవారం కూడా పది గంటలు దాటినా పాఠశాలకు రాలేదు. దాంతో పిల్లలు బడికి పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరుతున్నారు.



ఇదే విషయమై మండల విద్యాధికారిని వివరణ కోరగా.. విద్యార్థులకు రాగి జావ కోసమని మండల కేంద్రంలోని కార్యాలయానికి వెళ్లినట్టు సదరు టీచర్ చెప్పాడన్నారు. అందుకే ఆలస్యం జరిగిందని తెలిపారు. అయితే రాగి జావాను తీసుకురావాలనుకుంటే ఒంటిపూట బడి మూసిన తర్వాతనే వెళ్లాలి తప్పా.. బడిని తెరిపించకుండానే వెళ్లడం సరికాదని మండల విద్యాధికారి చెప్పారు. మండల ంలో ఈ ఒక్క ఉపాధ్యాయుడితోనే సమస్య ఉన్నదని.. ఎన్ని సార్లు హెచ్చరించినా అతనిలో మార్పురావడం లేదని మండిపడ్డారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం



నవతెలంగాణ-రాయపోల్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసిపి కె. పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కేంద్ర బలగాలు, సిఐఎస్ఎఫ్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ గురించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉపయోగించుకోవాలని, ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు, సిఐఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సీఐ



నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని సింగీతం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్‌ను జహీరాబాద్ రూరల్ సీఐ నైముద్దీన్, రాయికోడ్ ఎస్సై వెంకట్ రెడ్డిలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు చేయడం జరుగుతున్నదన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే సునీతరెడ్డి పూజలు



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని తుర్కల్ ఖానాపూర్ పంచాయతీ తార్కంపేట్ గ్రామంలోని శ్రీ సాయిబాబా ఆలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు సాగర స్వాగతం పలికి.. బాబా హారతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాబాగారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వావిలాల నరసింహులు, శ్రీనివాస్ గౌడ్, వంజరి ఆంజనేయులు, నరసింహారెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు పది పరీక్ష ప్రశాంతం



క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-జోగిపేట

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మాజీ సీడీసీ చైర్మన్ గౌతమ్ రెడ్డి, అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజులు అన్నారు. అందోల్ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు హాల్ క్రికెట్ పోటీలను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రస్తుతం యువత క్రికెట్ పోటీలకు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని, చక్కగా రాణించి అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.10 వేలుగా ఆర్గనైజర్లు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగమేశ్, పోతిరెడ్డిపల్లి క్రికెట్ టీం ఆర్గనైజర్లు భాస్కర్, సత్యం, జ్ఞానేశ్వర్, ఆదర్శ్, హర్షవర్ధన్, గోవిందా చారి, శ్రీనివాస్, మల్లేశం, చిన్న తదితరులు పాల్గొన్నారు.



జిన్నారం శివాలయానికి భవాని జువెలర్స్ విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక తాంబేలు గుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణానికి స్థానికంగా గల భవాని జువెలర్స్ ప్రతినిధులు ధర్మ రామ్, సిరివి రమేష్ బృందం జిన్నారం జీవన జ్యోతిర్లింగ శివాలయ కమిటీ ప్రతినిధులకు రెండు టన్నుల స్టీల్ విరాళంగా అందించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రతాప్‌రెడ్డి, మహేందర్ గౌడ్, అనిల్ రెడ్డి రాజేందర్ రెడ్డి, బిక్షపతి చారి, వడ్ల ఆనంద్ చారి బుక్క శ్రీకాంత్, రాజు, ప్రదీప్‌గౌడ్, అంజిరెడ్డి ఎందని నర్సింలు, మున్ని నర్సింలు, ఫణి గుప్తపాల్గొన్నారు.



చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు జహీరాబాద్ రూరల్ సీఐ నహిమెద్దీన్ తెలిపారు. కర్నాటక-తెలంగాణ సరిహద్దులో గల హుసేల్లి, మల్గి సరిహద్దు వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటుచేసి నగదు, మద్యం తరలివెళ్లకుండా వాహన తనిఖీలు చేపట్టినట్టు చెప్పారు.



కొనసాగుతున్న పోషణ్ పక్వాడ కార్యక్రమం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్, రాంనగర్లలో ఐసిడిఎస్ సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రవైజర్ అంజమ్మతో పాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. గర్భవతి మహిళలకు నూతన వస్త్రాలతో పాటు పౌష్టిక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగనావ్డీ టీచర్లు అనురాధ, సునీత విజయలక్ష్మి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని దేవునూర్, మర్వెళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్టు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న సమయంలో ఎవరైనా చిట్టీలు అందించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. 144వ సెక్షన్ అమల్లో ఉండగా పరీక్షా కేంద్రాల సమీపంలో గుంపులు గుంపులుగా కనిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు విలేకరులమని చెప్పుకొని పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని.. ఆ వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోక తప్పదని ఎస్ఐ చెప్పారు.



జిన్నారంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ బృందం స్థానికంగా సీసీరోడ్డు పనులను ప్రారంభించి ఎన్ఆర్ఈజీఎస్ పనులను మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోర బోయిన లావణ్య నరేష్, స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, నాయకులు కోటేష్ గౌడ్, ప్రవీణ్, ప్రదీప్ గౌడ్, యాదగిరి, మల్లేష్ యాదవ్, నర్సింలు, శ్రీనివాస్, నరసింహులు, సామయ్య పాపయ్య, పుట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాశారు. కాగా పరీక్షల నిర్వాహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని బాలికల ఉన్నత పాఠశాల, ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాల (ప్రైవేట్)లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ చెన్నూరు రూపేష్‌లు తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత ఏర్పాట్లను, విద్యార్థులకు కనీస సౌకర్యాలు అయిన తాగునీటి సదుపాయం, అత్యవసర మెడికల్ సేవలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన పరీక్షల నిర్వాహణ గైడ్‌లైన్స్ పాటిస్తూ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి కావాల్సిన అన్నిరకాల ఏర్పాట్లను పరీక్షా కేంద్రాల్లో చేసి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీచేసి, మూసివేయించడం జరిగిందన్నారు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ ఎవ్వరికి కూడా పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావడానికి అనుమతులు లేవనారు. పరీక్షా కేంద్ర వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే పదో తరగతి విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట రోడ్డు రావాణ శాఖ ఆధ్వర్యంలో కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేవదాస్, సంబంధిత అధికారులు, శ్రీనివాస్ చార్యులు, విజయ భాస్కర్ పాల్గొన్నారు

జోగిపేట : అందోల్ మండల పరిధిలో 6 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో టీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో 200 మంది, జెడీహెచ్‌ఎస్ అందోల్ 151, డాన్‌బాస్కో పాఠశాలలో 150, జడ్పీహెచ్‌ఎస్ జోగిపేటలో 160, ఎస్ఆర్‌ఎమ్ జూనియర్ కళాశాలలో 153, జడ్పీహెచ్‌ఎస్ నేరేడుగుంటలో 113 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యా ధికారి బండి కృష్ణ తెలిపారు. మొదటిరోజు 100 శాతం విద్యార్థులు హాజరయ్యారన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, పరీక్షను జోగిపేట ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్ పర్యవేక్షించారు.

మునిపల్లి : మండలంలో నాలుగు కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి. పెద్ద చెల్మెడా పరీక్ష కేంద్రంలో 88 మంది, కంకోల్ పరీక్ష కేంద్రంలో 106, మునిపల్లి పరీక్ష కేంద్రంలో 163, బుదేరా పరీక్ష కేంద్రంలో 99 మంది మొత్తంగా 450 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు మండల విద్యాధికారి దశరథ్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో రెండు మండలాలకు గాను 4 సెంటర్లలో 667 మంది విద్యార్థులకు గాను.. మొదటిరోజు 666 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్టు చెప్పారు. ఉదయం 8:30 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని.. ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాశారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుల్కల్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

ఝరాసంగం : మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగ్గా.. గంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అధికారులు అనుమతించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు మోడల్ పాఠశాల కేంద్రంలో 223 మంది, జిల్లా పరిషత్ హై స్కూల్లో 170 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొదటి రోజు ఏ ఒక్కరు కూడా గైర్హాజరు కాకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ సంజీవ రావు తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

న్యాల్‌కల్ : మండలంలో మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. మెటల్‌కుంటలో సెంటర్‌లో 109 మంది, న్యాల్‌కల్‌లో 134, హద్నూర్‌లో 146 మంది విద్యార్థులు మొత్తంగా 389 మంది మొదటి రోజు పరీక్షకు హాజరైనట్టు చెప్పారు. చీఫ్ సూపరింటెంట్ శివరాజ్, శాంతయ్య, అమృత్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా జరిగాయన్నారు.


జిన్నారం : స్థానికంగా గల గిరిజన గురుకుల బాలుర పాఠశాల, జిన్నారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోగల రెండు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరై పరీక్షలు రాశారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో కేటాయించిన 356 మంది విద్యార్థులకు గాను 354 మంది పరీక్షలకు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులను అధికారులు ఏర్పాటు చేశారు.













సరిహద్దు రాష్ట్రాల సహకారం అవసరం

నవతెలంగాణ-జహీరాబాద్

కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఇరు రాష్ట్రాల పోలీస్ అధికారులు ఒకొరికరు సహకరించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక మహీంద్రా అండ్ మహీంద్రా అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కర్నాటక, మహారాష్ట్ర, జహీరాబాద్, నారాయణఖేడ్ పోలీసుల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రాష్ట్ర సరిహద్దుపై బార్డర్ చెక్‌పోస్టుల ఏర్పాటుతోపాటు నేరస్తులను అదుపు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి.. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రణాళిక, వీఐపీల బందోబస్తుకు పోలీసుల సహకారం, నేరాల అదుపునకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమావేశంలో చర్చించినట్టు చెప్పారు. ఆయా రాష్ట్రాల పోలీస్ అధికారులు కూడా అన్ని విధాలా సహకరించేందుకు ముందుకు వచ్చారన్నారు. ఎక్కడ ఎప్పుడు ఏ సంఘటనలు జరిగినా సరిహద్దుపై వాటికి సంబంధించి సమన్వయంతో ఇకముందు విధులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసు ఆఫీసర్స్ కె రామ్ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించగా జహీరాబాద్ టౌన్, జహీరాబాద్ రూరల్ సీఐలు రవి, నయీముద్దీన్, జహీరాబాద్ సబ్-డివిజన్ ఎస్ఐలు, కర్నాటక పోలీసు అధికారులు, బీదర్, ఒస్మానాబాద్, చించోళి, డీఎస్పీలు సిఐలు క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీఓపై దాడిని ఖండిస్తూ నిరసన





నవతెలంగాణ-జోగిపేట

నాగర్ కర్నూల్ జిల్లా కోడెరు ఎంపీవో శ్రవణ్ కుమార్‌పై ఎంపీపీ చేసిన దాడిని ఖండిస్తూ అందోల్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ ఆధ్వర్యంలో కార్యదర్శులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులపై ప్రజా ప్రతినిధుల దాడులు సమంజసం కాదన్నారు. ఎంపీఓపై దాడి చేసిన ఎంపీపీని శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామాల భివృద్ధి కోసం పాటుపడుతున్న అధికారులపై వేధింపులను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు వీరయ్య, వినీత్, శ్రీకాంత్, నరసింహ గౌడ్, లింగాగౌడ్, నాగరాజు, అశోక్, కృష్ణ, ప్రదీప్, పుష్పలత, ఆశాలత, లీల సాయి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : ఎంపీఓపై దాడిని ఖండిస్తూ.. మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీడీఓతో పాటు కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరినందన్ రావు, ఉద్యోగులు రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, వాణి, సునీత, రాజు, వీరేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాడు.. నేడు జహీరాబాద్‌కు ప్రత్యేక స్థానం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గానికి ఉమ్మడి రాష్ట్రంతోపాటు.. నేడు తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రత్యేక స్థానం ఉన్నది. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జహీరాబాద్ ప్రాంతంలోని గురుజి వాడకు చెందిన ఆర్ దశత్ రెడ్డికి విద్యుత్ శాఖ బోర్డు సభ్యుడిగా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి వరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ మంత్రి ఎండి.ఫరీదొద్దిన్‌కు ఎమ్మెల్సీ పదవితోపాటు రాష్ట్ర స్థయిలో మరో రెండు పదవులు లభించిన విషయం తెలిసిందే. రెండోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ తనయుడు మహమ్మద్ తన్వీర్‌కు టీఎస్ ఐడీసీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారు. అలాగే జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వై.నరోత్తం కూడా ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం తాజాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే గిరిధర్‌రెడ్డికి రాష్ట్ర సినిమా ఆటోగ్రాఫీ చైర్మెన్‌గా నియమితులయ్యారు. దాంతో జహీరాబాద్ నియోజకవర్గానికి నాడు.. నేడు ప్రత్యేక స్థానం పరంపర నేటికీ కొనసాగుతూనే ఉన్నదని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. సినిమా ఆటోగ్రాఫీ చైర్మెన్‌గా నియమించబడిన గిరిధర్ రెడ్డి.. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన్ను పార్టీ గుర్తించి.. మంచి పదవితో గౌరవించిందని స్థానిక నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాలను సవరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాలను సవరించాలని.. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.28,223 గా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 73 షెడ్యూలు ఎంప్లాయిమెంట్లో పెరిగిన ధరలు ఆనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని, 2021 జూన్లో ఇచ్చిన ఐదు రంగాలు విజిట్ చేయాలని.. సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కరపత్రాన్ని సోమవారం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌కు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి 2 నెలలలోపు సూచనలు, అభ్యంతరాలు, పంపాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కమిటీ అభ్యంతరాలు సూచనలను పంపుతున్న పరిగణలోకి తీసుకోవాలన్నారు. కనీస వేతనాలపై ప్రిన్సిపల్ అడ్వైజర్ ప్లానింగ్ కమిషన్ స్టాండింగ్ కమిటీ ఇచ్చి రికమండేషన్ గాని, కనీస వేతనాల సలహా మండలి సూచనలు గాని, పెరుగుతున్న ధరలు గానీ, రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోలేదని భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పాత జీవోల వేతనాలకు, కొత్తగా ప్రతిపాదించిన వేతనాలను ఒక్క రూపాయి కూడా పెరగకపోగా కొన్ని షెడ్యూల్ ఎంప్లాయిస్మెంట్లో వేతనాలు తగ్గుతున్నాయన్నారు. పెరిగిన ధరలు, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా, కనీస వేతనాలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఐదేండ్లకొకసారి కనీస వేతనం సవరించాల్సి ఉందన్నారు. చట్ట ప్రకారం కనీస వేతనాలను సవరిస్తే ఇప్పటికి మూడుసార్లు వేతనాలు పెరిగేవి.. కానీ ఒక్కసారి కూడా పెరగలేదని మండి పడ్డారు. 2024 జనవరి 29న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 73 షెడ్యూల్ ఎంప్లాయిస్మెంట్స్ ప్రాథమిక నోటిఫికేషన్‌లో వేతనాలు దారుణంగా తగ్గించబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 28,223 ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. రాజయ్య,నాయకులు బాబురావు, ప్రసన్న, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా కొనసాగుతున్న మల్లన్న జాతర

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో యాదవ బృందం ఆధ్వర్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దాంతో గ్రామమంతా భక్తుల కోలాహలంతో సందడిగా మారింది. ఒగ్గు కథ కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. జిన్నారం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు భ్రమరాంబ మల్లికార్జున, ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ మొక్కులను చెల్లించుకుంటున్నారు. యాదవ సోదరుల బృందాలు జాతర ఉత్సవాలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమం భారీగా చేపట్టారు. దాదాపు వారం రోజులపాటు యాదవ బృందాలు పెద్దమ్మ గూడెంలో జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఉత్సవంలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
మంగళవారం 19 మార్చి 2024 www.navatelangana.com

మండలంలో వడగండ్ల వాన

నవ తెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని పలు గ్రామాలలో వడగండ్ల వాన పడింది. నార్లాపూర్, కల్వకుంట, వెంకటాపూర్, చల్మెడ నందిగామ, నస్కల్, బచ్చు రాజు పల్లి, రజక్ పల్లి, తిప్పనగుల్ల, జద్చుర్ల తండా, రాంపూర్, నందగోకుల్, నగరం నిజాంపేట గ్రామాలలో విస్తృతంగా గాలి దుమారంతో భయంకరంగా ఉరుములు మెరుపులతో వడగండ్ల వాన పడింది. ఈ వడగండ్ల వానతో ఎంతో నష్టం వాటిల్లిందని పలువురు రైతులు వాపోతున్నారు. మామిడి తోట, మామిడికాయలు రాలిపోయాయి. చెట్లు నేలకొరిగాయి, కరెంటు వైర్లు తెగిపోయాయి. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

నవతెలంగాణ-నిజాంపేట



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని మెదక్ జిల్లా రెడ్డి సంఘం నాయకులు పెద్దపైడి నవీన్ రెడ్డి అన్నారు. రెడ్డి కార్పొరేషన్ కోసం గత పది సంవత్సరాలుగా పోరాడుతున్నామని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంఘం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జిల్లా అధ్యక్షులు ఒంటేరు రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఎన్నికల నిర్వహణపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు. అభ్యర్థులు రూ. 95 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాల్సి ఉంటుందన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, సంగారెడ్డి, పటాన్చెరువు, దుబ్బాక, గజ్వేల్ 7 అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 18,12,858 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు నూతన ఓటర్లు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్‌కు రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందని, పోలింగ్ సిబ్బంది మొదటి రెండవ, తుది, ర్యాండమైజేషన్ పార్లమెంట్ పరిధిలో ఉన్న మొత్తం ఎన్నికల సిబ్బంది తీసుకొని చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడం పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసిసి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, సి విజిల్ యాప్‌లో లైవ్ వీడియో అప్‌లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్‌లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ప్రింట్ చేయమన్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతల్లో పోలింగ్ జరుగుతుందన్నారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు పటిష్ట నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటుచేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పిస్తే గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు.



మీడియా సెంటర్ పరిశీలన



నవతెలంగాణ-మెదక్

పార్లమెంట్ ఎన్నికల నియమావళిలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కాల్ సెంటర్, ఎంసిఎంసి మీడియా సెంటర్‌ను సోమవారం జిల్లా ఎస్పి బాలస్వామి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఎన్నికల్లో కాల్ సెంటర్‌లో వచ్చే పిర్యాదులు, లోకల్ ఛానల్ ప్రసారాలు, ఎన్నికల ప్రకటనలు, చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల రికార్డింగ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. టోల్ ఫ్రీ నంబర్ 1950లో వచ్చిన పిర్యాదులు, సి విజిల్‌లో వచ్చిన పిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ లను ఎలా రికార్డ్ చేయాలో సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ జిల్లా వైద్యాధికారిగా శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ

సన్మానించి జిల్లా వైద్య ఉద్యోగుల జేఏసీ



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా నూతన వైద్యాధికారిగా శ్రీరామ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు ఇక్కడపనిచేసిన చందూ నాయక్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లాకు ఆహ్వానిస్తూ సన్మానించారు. అలాగే నూతనంగా మెదక్ జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్‌ను టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు ఏ. సిద్దప్ప, ప్రధాన కార్యదర్శి సీహెచ్. రాజిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం. పాండురంగాచారీ, కోశాధికారి సుదర్శనం, ఉపాధ్యక్షులు బాలనర్సయ్య, ఎండి జాఫర్, సత్తమ్మ చందర్, శంకర్, సహాయ కార్యదర్శులు కృష్ణవేణి, మోయిజ్, సంపత్, యాదయ్య, జేఏసీ సభ్యులు, టిఎన్జీవో మెదక్ యూనిట్ కార్యదర్శి శ్రీకాంత్, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, డాక్టర్ నవీన్, పర్యవేక్షకుడు సుధాకర్, జగదీశ్వర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి తృతీయ వార్షికోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

యాదవుల కులదైవమైన శ్రీ మల్లికార్జున స్వామి తృతీయ వార్షికోత్సవం సోమవారం యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నందగోకుల్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి మేడలమ్మ కేతమ్మల వివాహ మహోత్సవం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. కళ్యాణం అనంతరం స్వామివారి ఆలయం వద్ద అగ్నిగుండాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మంగళవారం జమదగ్ని మునిరాజు రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఉంటుందన్నారు. బుధవారం చివరి రోజు కావడంతో గ్రామంలో శ్రీశైలం ఒగ్గు కళాబృందం ఒగ్గు కథ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు ఉడేపు రాజయ్య, శ్రీశైలం, దేవయ్య, యాదయ్య, శ్రీనివాస్, మల్లయ్య, శ్రీకాంత్, మహేష్, ప్రశాంత్, కనకరాజు తదితరులున్నారు.

మొదటి రోజు ప్రశాంతంగా పది పరీక్షలు









28 మంది విద్యార్థుల గైర్హాజరు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

తనిఖీలు నిర్వహించిన ఫ్లయింగ్ స్క్వాడ్

నవతెలంగాణ - మెదక్

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్ష కొనసాగగా గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 68 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు మొత్తం 10298 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 10270 మంది విద్యార్థులు హాజరయ్యారు. మిగితా 28 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఐదుగురు ప్రైవేట్ విద్యార్థులకుగాను నలుగురు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష కొనసాగింది. విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులకు పరీక్ష కేంద్రం లోపలికి సెల్‌ఫోన్‌ను అనుమతించలేదు. పబ్లిక్ పరీక్ష తొలిసారి రాస్తుండటంతో విద్యార్థుల్లో కాస్త ఆందోళన నెలకొంది. ఇదేక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకొని విద్యార్థులకు మనోధైర్యాన్ని చెప్పారు. తొలి రోజు పరీక్ష ఏ సమస్యలు తలెత్తకుండా సజావుగా సాగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.రాధాకిషన్ తెలియజేశారు.

నవ తెలంగాణ-నర్సాపూర్

పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల కోసం నర్సాపూర్ పట్టణంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే ఆరు పరీక్ష కేంద్రాలలో 975 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 967 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. ఎనిమిది మంది గైరాజరయ్యారని ఎంఈఓ బుచ్చా నాయక్ తెలిపారు.

నవతెలంగాణ చిలిపిచేడ్

మండల కేంద్రమైన చిలిపిచేడులో సోమవారం పది పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ఐదు పాఠశాలలకు చెందిన మొత్తం విద్యార్థులు 131 విద్యార్థులకుగాను అందరూ హాజరైనట్లు పరీక్ష ఇన్చార్జి మైఫుజూద్దీన్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఈఓ నీలకంఠం సోమవారం తెలిపారు. మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో బూరుగుపల్లి ఉన్నత పాఠశాల, సర్దన ఉన్నత పాఠశాల, హవేలీ ఘనపూర్ ఉన్నత పాఠశాల, హవేలీ ఘనాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మొత్తం విద్యార్థులు 537 మంది ఉండగా, 533 మంది విద్యార్థులు హాజరు కాగా, నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రశాంతమైన వాతావరణంలో పదో తరగతి పరీక్షలు సోమవారం జరిగాయని పరీక్ష చీఫ్ సూపరిడెంట్ సీతారాం సాంబయ్య, సుధాకర్ రెడ్డిలు తెలిపారు ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో మూడు సెంటర్లు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు వెల్దుర్తిలో 195 మంది, కుకునూర్ సెంటర్లో 130 మంది, మాసాయిపేట్ సెంటర్లో 107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్ద సిబ్బంది తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలు జడ్.పి.హెచ్.ఎస్ చేగుంట కేంద్రం వద్ద 144 మంది, వడియారం 143 మంది, దీప్తి విద్యా లయం 114, రెడ్డిపల్లి 139, చందాయి పేట 103, మక్క రాజుపేట 104 మంది విద్యార్థులు 747 మంది విద్యార్థులు హాజరై మొదటి రోజు ప్రారంభమైన తెలుగు పరీక్షను రాశారు.

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలంలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నార్సింగి ఉన్నత పాఠశాలకు చెందిన 92, శేరిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 21 మందికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. నార్సింగి ఉన్నత పాఠశాలలో అన్ని ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా తొలి పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రం వద్ద నో మొబైల్ ఫోన్ జోన్‌తో పాటు 144 సెక్షన్ విధించారు. విద్యార్థులు మండలంలోని పరీక్షా కేంద్రం వద్ద సమయానికి అర గంట ముందే చేరుకుని తమకు కేటాయించిన స్థలాన్ని చూసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులలో జరగబోయే పరీక్ష గురించి కాస్త ఆతృత, కాస్త జోష్ కనబడింది. నార్సింగిలోని పరీక్షా కేంద్రంలో పరీక్ష రాయవలసిన 113 విద్యార్థు లకుగాను అందరూ హాజర య్యారని, తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగా యని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేవని తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రా రెడ్డి, ఆర్ఐ నవీన్‌లు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారని పాఠశాల సిబ్బంది తెలిపారు. సోమవారం జరిగిన పరీక్ష గురించి విద్యార్థులను అడగగా విద్యార్థులు పరీక్ష బాగా రాశామని సంతోషంగా బదులిచ్చారు.







నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9 గంటలలోపే వారి తల్లిదండ్రులతో ఎగ్జామ్స్ సెంటర్ వద్ద సందడి నెలకొంది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరిగినట్లు పరీక్షల డిపార్ట్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ రషీద్, సిఎస్ దేవరాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని, పరీక్ష కేంద్రాల వద్ద ఇద్దరు వైద్యులు పది మంది ఇన్విజిలేటర్లు ఒకరు సిఎస్‌గా బాధ్యతలు నిర్వహి స్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా పాఠశా లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం 106, తెలుగు మీడియం 69, మొత్తం 175 మంది విద్యార్థి విద్యార్థులు హాజరయ్యారని ఒక్కరు కూడా గైర్హాజర్ కాలేదన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా తహశీల్దార్ ఆదేశాను సారం 144 సెక్షన్ పోలీస్ భద్రత కల్పించామన్నారు. విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హల్లో ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లుతో కలసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా, ఎన్నికల నియమావళిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, సంగారెడ్డి, మెదక్, నర్సాపూర్, పటాన్ చెరువు మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ లలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 18,12,858 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనకు పాల్పడరాదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, సందేహాలు ఉంటే సంప్రదించాలన్నారు. కంట్రోల్ రూమ్ వివరాలను మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు. ఓటరు జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టే ముందు సంబంధిత ఏఆర్ఓ, ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి రూ. 95 లక్షల వరకు ఖర్చు పరిమితి ఉందని, ఖర్చుచేసే ప్రతి పైసా ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తీసి అందులో నుంచే ఖర్చు చేయాలన్నారు. ఎన్నికల ఖర్చుల పుస్తకాన్ని నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్‌లో బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన జమ, ఉపసంహరణలు, నగదు లావాదేవీలు ఖర్చుల రసీదుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని సహాయ ఎన్నికల పరిశీలకులు షాడో రిజిస్టర్లో నమోదు చేస్తున్న లెక్కలతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచార అనుమతుల కొరకు కలెక్టరేట్‌లో నెలకొల్పిన సువిధ సెల్‌కు లిఖితపూర్వకంగా కనీసం 72 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



అన్ని అనుమతులు సువిధ ద్వారానే జరుగుతాయన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించినట్లు సమాచారం ఉంటే ఫోటోలు, వీడియోలను ఈసిఐ కల్పించిన సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఎన్నికల ప్రసార ప్రకటనలను జిల్లాస్థాయిలలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ నుంచి ఆంజనేయులు, బీఆర్ఎస్ నుంచి నర్సింహులు, బీజేపీ నుంచి ఎంఎల్ఎన్ రెడ్డి, బీఎస్పీ నుంచి సిద్దిరాములు, ఎంఐఎం నుంచి సయ్యద్ సాకేత్ అలీ, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
మంగళవారం | 19 మార్చి 2024 | www.navatelangana.com

జాతీయస్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు అజార్ హుస్సేన్ ఎంపిక



నవతెలంగాణ-మద్దూరు: హ్యాండ్ బాల్ జాతీయస్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు మద్దూరు మండల కేంద్రానికి చెందిన కోదూరు మహమ్మద్ అజర్ హుస్సేన్, ఎంపికైనట్టు మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల విజయబాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పైడిపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ టీం తరపున పాల్గొని అజార్ హుస్సేన్, మంచి ప్రతిభ కనబరిచి హ్యాండ్ బాల్ జాతీయ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అతని తండ్రి ఇంతియాజ్ కూడా 1986 నుంచి 88 వరకు హ్యాండ్ బాల్ క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పలు పథకాలు సాధించినట్లు ఆయన తెలిపారు, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అజర్ హుస్సేన్, ను సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కందుకూరి ఉపేందర్ గుప్తా, దామెర మల్లేశం, సిద్దిపేట జిల్లా స్పోర్ట్స్ హబ్బు కన్వీనర్ పాల సాయిరాం, పిడి దామెర ప్రేమ్ కుమార్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు తదితరులు అతన్ని అభినందించారు.

కవితను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ అరెస్టు చేశారని, ఆమెను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపుమేరకు అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ కవితను విడిచిపెట్టకుంటే తెలంగాణ సమాజం ఊరుకోదనీ అన్నారు. కవితపై అసత్య ఆరోపణలు చేసి, ఆమె రాజకీయ జీవితాన్ని అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. కవితను తక్షణమే విడుదల చేయాలని, లేనియెడల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆమరణ నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఐరన్ ముకుంద, నంగునూరు మండల ప్రధాన కార్యదర్శి దేవులపల్లి బొక్కల రాజు నంగునూరు మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, చేర్యాల మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు తిరుపతి, జగదేవపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసపాక ఆంజనేయులు, నంగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు దేవులపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

- రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చాయని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. పోస్టర్లు, పాంప్లెంట్లను ముద్రించేటప్పుడు వాటి మీద ప్రింటర్స్ అడ్రస్ కూడా కచ్చితంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై నిఘా ఉంచేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఒక ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, నేషనల్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ వింగ్, ఎంసీఎంసీ తదితర వింగ్స్ ఉంటాయని అన్నారు. ఈసారి 85 సంవత్సరాల పైబడిన వారికి హెూమ్ ఓటింగ్ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈవీఎంలు మరియు పోలింగ్ పర్సన్స్ ర్యాండమేజేషన్లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు జి. మోహన్ లాల్ (బిఆర్ఎస్), శ్రీనివాసరెడ్డి (బిజెపి), ఎండి ఎండి.ఇమాముద్దీన్, ఎండి.గయాసుద్దీన్ (కాంగ్రెస్), ఎండి.మునీర్, ఏఐఎంఐఎం, రవికుమార్, ప్రశాంత్ సిపిఐ(ఎం), ఎలక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గొర్రెలను పంపిణీ చేయాలి

- లేదంటే డీ.డీ డబ్బులు తిరిగి చెల్లించండి
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గొల్లకుర్మలు



నవతెలంగాణ -నంగునూరు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాము డీ.డీ డబ్బులు చెల్లించామని తమకు గొర్రెల యూనిట్లను అందించాలని కోరుతూ సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరికి ప్రజావాణిలో నంగునూరు మండలం అక్కెనపల్లి మధిర గ్రామమైన ఆరెపల్లి గొల్లకుర్మలు ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీలో భాగంగా తాము 22 యూనిట్లకు గానూ ఒక్కో యూనిట్ కు 43,750 రూపాయల చొప్పున మొత్తం 9,62,500 రూపాయలను జిల్లా కలెక్టర్ పేరిట డీ.డీ తీయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి తమకు గొర్రెల యూనిట్లను అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే తాము చెల్లించిన మొత్తం డీ.డీ డబ్బులను తిరిగి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ విషయమై రెండు మూడు రోజుల క్రితం సమీక్ష సమావేశం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గొర్రెల యూనిట్ల పంపిణీ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లకుర్మ సంఘ సభ్యులు యాదగిరి, అయిలయ్య, రామకృష్ణ, నాగరాజు, నర్సింలు, శ్రీను, మహేందర్, అరవింద్, నరేష్, రేణుక, కళవ్వ ఉన్నారు.

గొలుసు దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్ ,రిమాండ్



నవతెలంగాణ-దుబ్బాక

అక్బం పేట భూంపల్లి మండలం (భూంపల్లి పోలీస్ స్టేషన్) పరిధిలోని ఎనగుర్తి శివారులో ఈనెల 14న కోయాడ యాదమ్మ వద్ద కళ్ళు తాగేందుకు వచ్చి ఆమె మెడలోంచి రెండున్నర తులాల బంగారు పూస్తెల తాడును లాక్కెళ్ళిన నిందితున్ని పోలీసులు పట్టుకున్నారు. సోమవారం దుబ్బాక లోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ పీ.శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మ్యాన లావణ కుమార్ (34) ఆన్ లైన్ లోన్ యాప్స్ ద్వారా రూ.3 లక్షల వరకు, తెలిసిన వారి దగ్గర రూ.3 లక్షల వరకు రుణాలు పొందాడు. తిరిగి వాటిని చెల్లించకపోవడంతో లోన్ యాప్స్‌రుణాలు ఇచ్చిన వారినుండి వేధింపులు ఎక్కువయ్యాయి.దీంతో ఎలాగైనా ఆ రుణాలు తీర్చాలన్న ఉద్దేశంతో సులువుగా డబ్బులు ఎలా సంపాదించాలో యూ ట్యూబ్ లో చూసి గొలుసు దొంగతనానికి పాల్పడడం జరిగింది. సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బీ.అనురాధ,ఏసీపీ మధు పర్యవేక్షణలో సీఐ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుబ్బాక ,భూంపల్లి ఎస్ఐ లు విడివిడిగా రెండు బృందాలుగా ఏర్పడి 3 రోజుల్లోనే ఈ కేసును చేధించారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించి నిజామాబాద్, కామారెడ్డి, చేగుంట, రామాయంపేట, ముస్తాబాద్, సిద్దిపేట రూట్ లలో ఉన్న సుమారు 70 సీసీ పుటేజీలను పరిశీలించిన ఈ బృందం నిందితున్ని ఈ నెల 17 న పట్టుకొని విచారించారు. నేరం ఒప్పుకున్న లావణ కుమార్ వద్ద నుండి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి, అతన్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, మిరుదొడ్డి ఎస్ఐ పరశురాం, క్రైమ్ పార్టీ సిబ్బంది సాయికృష్ణ, రాజిరెడ్డి, రాంజీలను సీపీ అభినందించారని, త్వరలోనే వీరికి సీపీ అనురాధ చేతుల మీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందన్నారు. యువత రుణ యాప్ లు, ఆన్లైన్ గేమ్ ల జోలికి వెళ్ళద్దని, ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు, జాతీయ సైబర్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సీఐ సూచించారు.

వైద్య సేవలు అందించండి... మరింత అభివృద్ధి చేస్తా

- జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి. మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం తాను మొదటి ఉద్యోగం నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రస్థానం మొదలైందని ప్రస్తుతం జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆరోగ్య కేంద్రం రావడం చాలా సంతోషంగా ఉందని పాత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు ప్రజలకు అందించాలని కావలసిన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులు జిల్లా వైద్యాధికారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిలు కాశీనాథ్, శ్రీనివాస్ , బాపురెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

- చేర్యాల సీఐ ఎల్. శ్రీను



నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికల నియమావళిని ప్రజలు, ప్రజాప్రతినిధులు తప్పకుండా పాటించాలని చేర్యాల సిఐ ఎల్. శ్రీను అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయం లో సోమవారం సీఐ శ్రీను విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బార్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరెవరైనా రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంబడి తీసుకొని వెళ్ళవద్దన్నారు. ఒకవేళ ఏదైనా ఎమర్జెన్సీ గురించి డబ్బులు తీసుకొని వెళితే దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా గోడలపై రాతలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఎవరైనా ప్రచారానికి వస్తే అడ్డుకో వద్దని ప్రజాస్వామ్యం దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని తెలిపారు. మైక్ పెర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ప్రార్థన మందిరాలు, మసీదుల వద్ద సౌండ్ సిస్టం ను ఉపయోగించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల కోడ్ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి మానసిక ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా ఆలోచించి రాయాలని తెలిపారు. పోలీస్ సర్కిల్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద 500 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించడం జరిగిందని, అయిదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది గుమికూడవద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ముదిరాజులకే రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

- ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని, కేవలం 10 శాతం కూడా లేని గంగపుత్రుడు అయిన సాయికుమార్ కు చైర్మన్ పదవి ఎలా ఇస్తారని హుస్నాబాద్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ ప్రశ్నించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజు జాతికి సంబంధించిన మత్స్యకార సొసైటీలు దాదాపు 6000 పైచిలుకు ఉన్నాయని, అలాంటి ముదిరాజులను కాదనడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 37 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించడాన్ని స్వాగతిస్తూనే ముదిరాజులకు అన్యాయం చేస్తూ గంగ పుత్రుడు అయినటువంటి మెట్టు సాయికుమార్ కు చైర్మన్ పదవి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరారు.

ప్రశాంతంగా మొదటి రోజు పది పరీక్షలు









నవతెలంగాణ-రాయపోల్

పదో తరగతి పరీక్షల సందర్భంగా రాయపోల్ మండల పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అని విద్యాశాఖ అధికారి నరసమ్మ తెలిపారు. సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. రాయపోల్ మండలంలోని రాయపోల్ పరీక్ష కేంద్రంలో 217 మంది విద్యార్థులు, బేగంపేట పరీక్ష కేంద్రంలో 188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.

నవతెలంగాణ-కొండపాక

పదో తరగతి పరీక్షలు సోమవారం కొండపాక మండలంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఉమ్మడి కొండపాక మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో 755 మంది మందికి గాను అందరూ పరీక్షలు రాశారు. దుద్దెడ లో 200 మంది, కొండపాక బాలుర పాఠశాలలో 147 మంది, కుకునూర్ పల్లి పాఠశాలలో 168 మంది, కొండపాక మోడల్ స్కూల్ లో 240 మంది పరీక్షలు రాశారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని కొండపాక ఎంఇఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ-వర్గల్

పదోవతరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి తెలిపారు. వర్గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్గల్, నెంటుర్, గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులు మొత్తం 646 మంది నాలుగు పరీక్ష కేంద్రాల్లో పదోవతరగతి పరీక్షలకు హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా పూర్తి ఏర్పాట్లు చేశామని, ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభమయ్యాయని మండల ఎంఈఓ తెలిపారు.

ఆర్మీ ఉద్యోగం రాదనే బెంగతో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-మద్దూరు: ఆర్మీ ఉద్యోగం రాదనే బెంగతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసి, చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన దూళ్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ తెలిపిన వివరాల ప్రకారం. కూటిగల్ గ్రామానికి చెందిన తిగుళ్ల రమేష్(19) అనే యువకుడు గత నెలలో హనుమకొండలో ఆర్మీ సెలక్షన్ కోసం శిబిరానికి వెళ్లగా, అక్కడ మెడికల్ చెక్ అప్ చేయడంతో చేతులు వంకరగా ఉన్నాయని, అతన్ని రిజెక్ట్ చేశారు. దీంతో తనకు ఎప్పటికీ ఆర్మీ ఉద్యోగం రాదని మనస్థాపనతో ఈనెల 16న అతని వ్యవసాయ బావి వద్ద గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా. మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఐదు గంటలకు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

మెదక్ ఎంపీగా పోటీ చేస్తా

- టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని, రాజకీయాలలో కుమ్మరి కులానికి ప్రాధాన్యత లేనందున తనకు ప్రాధాన్యత ఇవ్వాలని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. సోమవారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ అధికారంలో కాంగ్రెస్ పార్టీ లేనప్పటి నుండి పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేశానని, అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ రాలేదని అన్నారు. అధిష్టానం అవకాశమిస్తే మెదక్ ఎంపీ కి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తనకు టికెట్ ఇవ్వకుంటే రెబల్ గా నైనా పోటీ చేస్తానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పలు నియోజకవర్గాలలో పర్యటించి, భవన నిర్మాణ కార్మికులతో సమావేశాలు జరిపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయించినట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగా కార్మికుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నానని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భవన నిర్మాణ రంగా కార్మికులకు తాను ఇచ్చిన పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని అన్నారు. బీసీలలో, రాజకీయంగా వెనకబడ్డ కుమ్మరి కులానికి, ఆ కులానికి చెందిన తనకు టికెట్ ఇచ్చి రాజకీయంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి తాను నమ్మిన బంటునని, ఎన్నో సంవత్సరాలుగా ఆయనతో కలిసి పని చేసినట్లు తెలిపారు.

క్రిమిసంహారక మందులతో పంట నష్టం

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ అధికారి, కంపెనీ ప్రతినిధులు



నవతెలంగాణ-కొండపాక

వరి పంటకు పురుగుల మందు స్ప్రే చేస్తే పంట అంతా చెడిపోయిందని కొండపాక మండలం దుద్దెడకు చెందిన రైతు ఆందోళనకు దిగాడు. దుద్దెడ గ్రామానికి చెందిన చిలుమల శ్రీనివాస్ అనే రైతు తన రెండు ఎకరాల వరి పంటకు తెగులు సోకడంతో వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద గల పురుగుల మందు దుకాణం నుంచి గత పది రోజుల క్రితం క్లోరోపైరీఫాస్, సూపర్ మిథిన్, కార్బేన్ డిజం,మ్యాంకోజిమ్ మందు కొనుగోలు చేసి స్ప్రే చేయగా తెగులు నివారణ ఏమో గాని పంట ఎర్రగా మారి పంట పూర్తిగా నష్టపోయిందని ఆందోళనకు దిగాడు. దాంతో దుకాణ యజమాని మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని, సంబంధిత కంపెనీ వారిని రప్పించి రైతుతో మాట్లాడించారు. ఎర్రగా మారిన పంటలను పరిశీలించారు. పైన పేర్కొన్న మందులు స్ప్రే చేస్తే నష్టం కాలేదని ఈ మందులో వేరే కంపెనీ చెందిన గడ్డి మందు కలిపి స్ప్రే చేయడం వల్ల జరిగిందని తెలిపారు. అయినప్పటికీ శాంపిల్స్ తీసుకువెళ్లి నిర్ధారణ చేస్తామని తమ కంపెనీ మందు వలన నష్టం జరిగితే పరిహారం అందిస్తామని కంపెనీ నిర్వాహకులు తెలపడంతో ఆందోళన విరమించారు.

ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన గౌటి బాబేష్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రాష్ట్ర ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను ఫిషర్మెన్ కార్యదర్శి గౌటి బాబేష్ సోమవారం హైదరాబాదులోని గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మత్స్యకారుల అభివృద్ధికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బాగన్న కరుణాకర్, బోదాస్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన డిఎంహెచ్ఓని కలిసిన హెచ్ 1 యూనియన్ నేతలు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ 1 యూనియన్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ జాకీర్ హుస్సేన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. వ్యాధుల నిర్మూలనలో భాగంగా జిల్లాను ముందువరుసలో ఉంచేందుకు యూనియన్ పక్షాన తమ వంతు సహకారం అందిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. అలాగే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం యూనియన్ నూతన డైరీని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఎంహెచ్ ఓ డాక్టర్ కాశీనాథ్, యూనియన్ జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నక్క రాములు, మహిళా సంఘం నాయకులు సామ్రాజ్యం, గాలేమ్మ లింగం, భాస్కర్, మల్లేశం, అప్తాల్మిక్ ఆఫీసర్లు శ్రీనివాస్, భద్రయ్య, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో పోషణ పక్షోత్సవాలు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని అంగన్వాడీల ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..పోషణ పక్షోత్సవాల్లో భాగంగా ఊకిదులు, కొర్రలు, అరాయి కొర్రలు, సాములు, అరికెల గురించి తల్లులకు వివరించినట్టు ఆమె తెలిపారు. పోషక ఆహారాలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె కోరారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడి టీచర్లు బేజాడి యాకమ్మ పబ్బతి దుర్గలత, బోయిని భాగ్యమ్మ గజ్జల మౌనిక, ఆశా కార్యకర్తలు ఎల్లమ్మ, సి ఏ జోబ తపస్సు, ఆయాలు మేరీ, అనసూయ, రాజమణి, దివ్య, పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం



నవతెలంగాణ- కొండపాక

సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం కేంద్రం లో ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం సోమవారం గణపతిపూజ, పుణ్యహవాచనం, కంకణదార, నాందీ, అంకురార్పణ, అంఖండ దీపస్థాపన, తదితర వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. అనంతరం పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ వైస్ చైర్మెన్ అమరేందర్, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య గ్రామ పెద్దలు, ముదిరాజు కులస్తులు తదితరులు పాల్గొన్నారు

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా రవీందర్ గౌడ్ నియామకం



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ కారకర్తలు, నాయకులు, సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా కేంద్రప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాల గురించి అన్ని గ్రామాల్లో విస్తత ప్రచారం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో భాగంగా బీజేవైయం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బబ్బూరి రవీందర్ గౌడ్ ని బీజేపీ కార్యకర్తలు శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీరాం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ప్రదీప్ గౌడ్, శంకర్ గౌడ్, జాలిగామ శ్రీనివాస్ గౌడ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

రఘునందన్‌ను కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును సోమవారం మర్కుక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు రమేష్, నాయకులు రాజాసింగ్, కొమురయ్య, శంకర్ రెడ్డి, మహేష్ గౌడ్, బాలకృష్ణ, కొత్వాల్ రాజు, అయా గ్రామాల బిజెపి నాయకులు తదితరులున్నారు.

ఎల్లమ్మ దేవాలయంలో చోరీ



నవతెలంగాణ-తొగుట

మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయం తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఆలయంలో అమ్మ వారికి చెందిన ఆబరణాలు ముక్కు పుడక, కమ్మలు చోరీకి గురైనట్టు గుర్తించారు. ఆలయంలో హుండీ ఎత్తుకెళ్ళి నగదు దొంగిలించారు. సంఘటన స్థలానికి తొగుట ఎస్ఐ లింగం పరిశీలించి విచారణ చేపట్టారు.

అక్రమ రవాణపై టాస్క్ పోర్స్ అధికారుల కొరడా

- వాహనం, జేసీబీ యంత్రం, ఇసుక నిల్వల సీజ్



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో గుట్టుగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణపై టాస్క్‌పోర్స్ అధికారులు సోమవారం కొరడా ఝుళిపించారు. ఈ నెల 16న 'అర్ధరాత్రి గుట్టుగా ఇసుక అక్రమ దందా' అనే శీర్షికతో మండలంలో సాగుతున్న అక్రమ ఇసుక దందాపై కథనం ప్రచురించింది. బేగంపేట గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక నిల్వలపై టాస్క్ పోర్స్ అధికారులు స్థానిక పోలీసులతో కలిసి దాడి చేశారు. అక్రమ ఇసుక నిల్వలతో పాటు అక్రమ ఇసుక రవాణ చేస్తున్న వాహనం, జేసీబీ యంత్రాన్ని సీజ్ చేశారు. ఇసుక రవాణపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యల నిమిత్తం ఎస్ఐ క్రిష్ణారెడ్డికి బాధ్యతలు అందజేసినట్టు టాస్క్‌పోర్స్ అధికారులు తెలిపారు.

గుగ్గిల్ల కుంట మత్తడి కాల్వకు అడ్డుగా ఉన్న నిర్మాణం తొలగింపు





నవతెలంగాణ-కొమురవెల్లి

గుగ్గిళ్ళ కుంట మత్తడి కాల్వ అడ్డుగా ఉన్న నిర్మాణాన్ని ఇరిగేషన్ అధికారులు సోమవారం తొలగించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుగ్గిళ్ళ కుంట మత్తడి కాల్వను పక్కన వున్న రియల్ ఎస్టేట్ వెంచర్ వాళ్ళు ఆక్రమించారంటూ ఆదివారం చేపట్టిన నిరసన కార్యక్రమం పలు దిన పత్రికలలో ప్రచురితమైంది. ఈ కథనాలకు ఇరిగేషన్ ఏఈ స్పందించారు. అడ్డుగా నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని జేసీబీతో తొలగించారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ (మల్టీ పర్పస్), ఇందిరానగర్ జడ్పీ హై స్కూల్‌లలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మికంగా పరిశీలించారు. సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా ఉదయం జిల్లా కలెక్టర్ సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ (మల్టీ పర్పస్), మరియు ఇందిరానగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను, సెక్యూరిటీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్‌లను ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, ఎండాకాలం కాబట్టి విద్యార్థులకు అందుబాటులో ఓఆర్ఎస్ తోపాటు అవసరమైన మందులతో వైద్య శిబిరం తప్పక అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

జిల్లా విద్యాశాఖాధికారి పరీక్షా కేంద్రాల సందర్శన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సందర్శించారు. రాజగోపాలపేట ఉన్నత పాఠశాల, నంగునూరు ఉన్నత పాఠశాల, అక్కెనపల్లి మోడల్ స్కూల్ లను సందర్శించి పరీక్ష జరుగుతున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షకు మూడు పరీక్షా కేంద్రాల్లో 363 మంది విద్యార్థులకు వంద శాతం హాజరైనట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. ఎంఈఓ దేశిరెడ్డి రాజగోపాల్ పేట పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు స్వాగతం పలికారు. పరీక్ష కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరీక్షా సమయాలలో బస్సులు లేకపోవడంతో వారి పిల్లలను ప్రైవేట్ వాహనాల్లో పరీక్షా కేంద్రానికి పంపించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో ఎంపీడీఓ సిబ్బంది నిరసన



నవతెలంగాణ-బెజ్జంకి

నాగర్ కర్నూలు జిల్లా కోడెరు మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీఓ శ్రవణ్ కుమార్ పై కోడేరు ఎంపీపీ దాడి చేయడాన్ని నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ లక్షప్ప ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిపై దాడి చేసిన ఎంపీపీపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది డిమాండ్ చేశారు. ఎంపీఓ విష్ణు వర్ధన్,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోహెడలో బొమ్మ వెంకన్న వర్ధంతి



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న వర్ధంతి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎనలేని సేవలు చేసి, ఈ ప్రాంత ప్రజలలో చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్షుడు బస్వరాజు శంకర్, ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు గూడ స్వామి, కూరెళ్ళ గ్రామశాఖ అధ్యక్షుడు బండారి రవి, గాజుల వెంకటేశ్వర్లు, మంద కిష్టయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంట్ స్థానం బీజేపీదే : శ్రీధర్

నవతెలంగాణ- గజ్వేల్



త్వరలో జరగబోయే మెదక్ పార్లమెంట్ స్థానం బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు విజయం సాధిస్తారని గజ్వేల్ బిజెపి నాయకులు తూమ్ శ్రీధర్ అన్నారు. సోమవారం గజ్వేల్లో ఆయన ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బిజెపికి భారీ మెజార్టీ తెచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు శ్రమిస్తామన్నారు. ప్రధానమంత్రి కృషితోనే గజ్వేల్ కు రైల్వే లైన్ వచ్చిందని ఆయన అన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో భారత్ నగర్ లోనీ వృద్ధాశ్రమం లోని 20 మంది వృద్ధులకు ఒక దాత ఆర్థిక సహాయంతో దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేసినట్లు వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ మంకాల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వనిత క్లబ్ వారు చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారనీ, ఇలాంటి సేవ చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఆశ్రమం నడిపిస్తున్న కూర అనంతయ్యకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మర్యాల వాణి, జిల్లా రేణుక, మర్యాల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవైభవం వైపు గజ్వేల్ కాంగ్రెస్ అడుగులు

- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి టచ్‌లో ఉంటున్న నేతలు
- త్వరలో గాడిపల్లి భాస్కర్ కాంగ్రెస్ తీర్థం

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. పార్టీలో చేరేందుకు కొంతమంది నేతలు ప్రయత్నిస్తున్నారని ఆయన వర్గీయులు చెబుతున్నారు. పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో భారీ రాజకీయ సమీకరణలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు ఏ పార్టీలో ఉంటారో స్పష్టమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. గజ్వేల్ మాజీ మున్సిల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ బిజెపి నుండి త్వరలో కాంగ్రెస్‌లో చేరడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థుల ఖరారు కాగానే చేరికలపర్వం మరింత ముమ్మరం అవుతుందని కాంగ్రెస్ వర్గా లు చెబుతున్నాయి. దీంతో గజ్వేల్ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రానుందన్న సంతోషంలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోనే అమలు చేయడంతో పాటు పలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తుండడంతో ప్రజల్లో పలుకుబడి పెరిగిందని పార్టీవర్గాలు అంటున్నాయి. తూప్రాన్, కొండపాక, గజ్వేల్ మండలాల నుంచి చేరికలు జరిగితే కాంగ్రెస్ పార్టీకి బలం పెరుగుతుందని అంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం చేసిన వ్యాఖ్యాలతో కాంగ్రెస్‌లో చేరాలనుకునే నాయకులకు ఆశలు చిగురించాయి. గజ్వేల్, వర్గల్, ములుగు, మర్కుక్ , జగదేవ్ పూర్, కొండపాక, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల నుండి సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీల ముఖ్య నాయకులతో కాంగ్రెస్ నాయకులు చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. మెదక్ పార్లమెంట్‌కు పోటీ చేసే విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలనుంచి అభ్యర్థులు ఇంకా ఖరారు కాలేదు. రెండు పార్టీల్లో తమకు ఇష్టం లేని వ్యక్తులకు టికెట్లు వస్తే బీజేపీ అభ్యర్థి ఇప్పటికి ఖరారు అయిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ బిజెపిలో చేరారు. మారిన రాజకీయ సమీకరణల మూలంగా ఆయనతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకోనున్నారు. భాస్కర్‌కు గుండె ఆపరేషన్ కావడంతో డిసీసీ అధ్యక్షులు సర్వారెడ్డితో పాటు. మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. దానివల్లే చేరిక ఆలస్యం అయిందని చెబుతున్నారు. గతంలో బీజేపీలోకి వెళ్లిన వారిలో కొంతమంది నాయకులు అదేబాటలో ఉన్నారని తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నిక లుజరిగే అవకాశాలు ఉన్నందున ఇప్పుడే పార్టీ మారి తమ స్థానాన్ని పదిల పరుచుకోవాలని గ్రామాలలోని స్థానిక నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఇంకా తమ అభిప్రాయాన్ని స్పష్టం చేయడం లేదు. గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్‌కు పూర్వవైభం తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నవ తెలంగాణతో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి తెలిపారు.

తొలగించిన స్టాఫ్ నర్స్‌లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- సిఐటియు జిల్లా ఔట్సోర్సింగ్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలగించిన ఔట్సోర్సింగ్ స్టాఫ్‌నర్స్‌లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ స్టాఫ్‌నర్సులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డిఎంహెచ్ఓ జిల్లా అధికారి పి. శ్రీనివాస్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిష్కారానికి సత్వర కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఔట్సోర్సింగ్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు లతతార గీత మాట్లాడుతూ... 2019 కరోనాకాలంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా ఔట్సోర్సింగ్ పద్ధతిలో 100 మందిని రిక్రూట్మెంట్ చేసుకుందని తెలిపారు. వారిని పర్మినెంట్ చేస్తామని హామీతో తీసుకున్నారని కానీ, గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న స్టాఫ్‌నర్స్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ వేసి ఎగ్జామ్ నిర్వహించిందన్నారు. తర్వాత కొత్తగా వచ్చిన ప్రభుత్వం రిజల్ట్ ప్రకటించి మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. కరోనాకాలంలో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందించిన ఔట్సోర్సింగ్ స్టాఫ్‌నర్స్‌లను రెగ్యులరైజ్ చేయకపోగా వీరుని విధుల నుండి తొలగించడం దారుణమన్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ ప్రభుత్వం ఆర్డర్ కాపీ ఇవ్వకుండా వీరిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నామంటూ వారి వ్యక్తిగత ఫోన్లకి మెసేజ్లు పంపించారని అన్నారు. ప్రభుత్వం ప్రకటన వచ్చేంతవరకు వీరిని ఉద్యోగాలలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచన చేసి జిల్లాలో ఎక్కడ ఖాళీగా ఉన్నాయో అక్కడ తమను ఎన్‌హెచ్ఎం ఖాళీలను కాంట్రాక్ట్ పద్ధతిన అడ్జస్మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ సిబ్బంది సంపత్, రాజ్ కుమార్, ముకన్య, బాలస్వామి, తార, గీత, శ్వేత, బాలలక్ష్మి, వనజతో పాటు 100 మంది పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు







నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. 9:30 కు పరీక్షా సమయం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఒక గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు. విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఎగ్జామ్ సెంటర్ వద్ద ఎలాంటి అ వాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ విధించారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యాశాఖ, రెవెన్యూ పోలీసు అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. 13988 విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 11 మంది విద్యార్థులు హాజరు కాకపోవడంతో 13977 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రాల్లోకి అరగంట ముందుగా అనుమతించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరీక్షల నిర్వహణపై మానిటరింగ్ చేశారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని బాలికల,బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రాంభమైనాయి. బాలికల పాఠశాలలో (150),బాలురలో (134) మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి జరిగిన పరీక్షలకు నూరు శాతం విద్యార్థులు హైజరైనట్లు అయా కేంద్రాల నిర్వహణ అధికారులు తెలిపారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలో పాములపర్తి, మర్కుక్, చేబర్తి, దామరకుంట, కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల ఉండగా వీటిలో 230 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందుకుగాను మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 119 మంది, పాములపర్తి 111 మంది విద్యార్థులకు 2 సెంటర్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు అందరూ హాజరయ్యారని ఎంఈవో ఉదయ బాస్కర్ రెడ్డి తెలిపారు.

ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జానీ వెస్లీ



నవతెలంగాణ-గజ్వేల్: గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నష్టాల్లో ఉందని, ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. సోమవారం మార్కెట్ కార్యాలయంలో నవ తెలంగాణతో మాట్లాడారు. గత ప్రభుత్వంలోనే జి ప్లస్ వన్ గదులు నిర్మించాలని ప్రతిపాదన పంపామని ఆయన తెలిపారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఏడాదికి. రూ ఐదు కోట్ల ఆదాయం ఉన్నప్పటికీ మూడు కోట్ల ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లో మొత్తం 240 స్టాల్స్ ఉండగా ఒక కూరగాయల కేటాయించిన111 స్టాల్స్ లో 45 వరకు ఖాళీగా ఉన్నాయని ఆయన చెప్పారు. 16 షెటర్స్ ఉండగా అందులో పది ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నష్టాల్లో ఉంద ని ఆయన తెలిపారు. మార్కెట్ పరిధిలో ఉన్న ట్రేడర్స్ ఇతర వాటి నుండి వచ్చిన ఆదాయం నష్టాలు భరించ వలసి నష్టాలు ను పూడ్చుతున్నామన్నారు. అధికారులు, సిబ్బంది మార్కెట్ ఆదాయానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కరెంటు బిల్లులు, జీతాలు తదితర వాటిని చెల్లిస్తున్నామని ఆయన చెప్పారు. రెండు మార్కెట్లు ఉంచుతున్నామని ఆయన తెలిపారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కు వచ్చే వారికి అన్ని సౌకర్యాలు అక్కడ ఉన్నాయని శుభ్రం ఉంచుతున్నామన్నారు.

ఎంపీఓపై దాడికి పంచాయతీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎంపిఓ పై మండల పరిషత్ అధ్యక్షులు దాడి చేసి కొట్టడాన్ని నిరసిస్తూ సోమవారం హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల పంచాయతీ కార్యదర్శులు హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారుల సంఘం స్టేట్ కన్వీనర్ కే సురేష్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో అన్ని శాఖల అంటే అత్యధికంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నది పంచాయతీ రాజ్ శాఖ మాత్రమే అన్నారు. గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న ఎంపీఓపై దాడులు చేయడం బాధాకరమన్నారు. ఎంపీఓపై దాడి చేసిన మండల పరిషత్ అధ్యక్షులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ శాఖ కార్యదర్శి జి మోహన్, హుస్నాబాద్ ఎంపీఓలు సత్యనారాయణ, కవి కుమార్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కార్మికులకు జీతాలు ఇవ్వాలి

నవతెలంగాణ- సిద్దిపేట



పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్, ఉద్యోగ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ మెడికల్ , హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, బహుజన కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు దబ్బెట ఆనంద్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ కి తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, బహుజన కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా నలుమూలల ప్రాంతాల నుంచి కార్మికులు వచ్చి పని చేస్తున్నరనీ, కనీసం బస్ చార్జీలకు, పెట్రోల్‌కు కూడా డబ్బులు లేక అనేక ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్నారని, జీతభత్యాలు రాక వారి కుటుంబాలను పోషించుకోలేక, పిల్లల ఫీజులు కట్టలేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. వెంటనే జీతభత్యాలు ఇవ్వాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం

- పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్



నవతెలంగాణ- గజ్వేల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తక్షణమే పరిష్కారం చేస్తున్నారని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. సోమవారం సంగుపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాం టి సమస్యలు ఉన్నా నర్సారెడ్డి వద్దకు వస్తున్నారని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. నిరం తరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని చెప్పిన గత ప్రభుత్వం, నాయకులు తప్పుడు ప్రచారం చేశారని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సక్సెస్ అయిందన్నారు.

పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డ

- సిడిపిఓ శారద



నవతెలంగాణ-చేర్యాల

గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారని సిడిపిఓ శారద అన్నారు. చేర్యాల మున్సిపాలిటీలో ఉన్న 9 అంగన్వాడి కేంద్రాల పరిధిలోని అంగన్వాడి టీచర్ల సమక్షంలో సోమవారం చేర్యాల ప్రాజెక్టు సిడిపిఓ శారద, సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం పట్టణంలోని కురుమవాడ అంగన్వాడి సెంటర్ వన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడా తీసుకోవాలన్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డు లలో బరువు సూచించిన విధంగా ఉండాలని, ప్రతి నెలా పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి బరువు, ఎత్తు చూసి వారి ఎత్తు, బరువు పెరిగేలా చూడాలని తెలిపారు. ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆట పాటలు విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారని అన్నారు. పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై తల్లులకు, కిశోర బాలికలకు, వృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ టీం కనకరాజు, అంగన్వాడీ టీచర్లు ఆముదాల బాలమణి, తాటిపాముల కష్టవేణి, వీరమణి, స్వరూప, రేణుక, శోభ,బాలవ్వ, రేణుక, స్వరూప, ఆశా కార్యకర్తలు హైమావతి, జ్యోతి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని పురుగుల మంది తాగి కొడుకు మృతి

నవతెలంగాణ-వెల్దుర్తి



తండ్రి మందలించడంతో క్షణికావేశంతో కొడుకు పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో జరిగింది. సోమవారం వెల్దుర్తి ఎస్ఐ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొప్పులపల్లి గ్రామానికి చెందిన బాలగోని నర్సాగౌడ్ తన కొడుకు శేఖర్ గౌడ్ (23) పని చేయకుండా జల్సాలు చేస్తూ తిరుగుతున్నాడని గమనించి మందలించాడు. దీంతో క్షణికావేశానికి గురైె శేఖర్ గౌడ్ గత శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు. వెంటనే అతన్ని హుటాహుటిన తూప్రాన్ హాస్పిటల్ తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శేఖర్ గౌడ్ ఆదివారం మృతి చెందాడు. సోమవారం పోస్టుమార్టం నిర్వహించి మాసాయిపేట మండలం కొప్పుల పల్లి గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.